కణ్వయుద్ధాన్ని బాబర్ ఎవరితో చేశాడు?

భారత్‌పై ముస్లిం దండయాత్రలు

మహ్మద్‌బిన్ ఖాసీం (క్రీ.శ.712)
- క్రీ.శ. 712లో భారత్‌పై దండెత్తిన తొలి ముస్లిం. ఇతను అరబ్బు దేశానికి చెందినవాడు. సింధూరాజు దాహర్‌పై దండెత్తాడు.
- ముస్లిమేతరులపై తొలిసారి భారత్‌లో జిజియా అనే మత పన్ను విధించాడు.
- ఆంగ్ల చరిత్రకారుడు 'ఆచార్య లేన్‌పూల్' ఈ దండయాత్రను ఫలితం లేని విజయంగా వర్ణించాడు.

గజనీ మహమ్మద్ (క్రీ.శ.1000-1027)
- భారత్‌లోని సిరిసంపదలు కొల్లగొట్టడానికి 17 సార్లు దాడి చేశాడు. అనేక హిందూ దేవాలయాలను ధ్వంసం చేశాడు.
- గజనీ దాడులు నాటి రాజపుత్రులు క్రీ.శ.1008 'వైహింద్ యుద్ధం'లో ఐక్యంగా ఎదుర్కొన్నారు.
- గజనీతో పాటు ఫిరదౌసి, అల్‌బెరూని అనే అరబ్బు కవులు భారత్‌కు వచ్చారు.
- ఫిరదౌసి షానామా అనే గ్రంథం రచించాడు. అల్‌బెరూని కితాబ్-ఉల్-హింద్‌ను రచించాడు.

మహ్మద్ ఘోరీ (క్రీ.శ.1176-1206)
- ఘోరీ ప్రధానంగా భారత్‌లో భూభాగం పొందడానికి దాడి చేశాడు.
- ఘోరీ దాడులను నాటి రాజపుత్రులు సమర్థవంతంగా ఎదుర్కోలేకపోయారు.
- ఈ సందర్భంలోనే 1191లో మొదటి తరైన్ యుద్ధం, 1192లో రెండో తరైన్ యుద్ధాలు జరిగాయి.
- రెండో తరైన్ యుద్ధం తర్వాత ఘోరీ తన టర్కిష్ సేనాని అయిన 'కుతుబుద్దీన్ ఐబక్'ను భారత దేశ ప్రతినిధిగా నియమించాడు.
- క్రీ.శ. 1206లో ఘోరీ మరణించగా భారత్‌లో కుతుబుద్దీన్ ఐబక్ స్వతంత్రం ప్రకటించుకోగా భారత్‌లో ఢిల్లీ సుల్తాన్‌ల పాలన మొదలైంది.

ఢిల్లీ సుల్తానులు (క్రీ.శ. 1206-1526)
- ఢిల్లీని రాజధానిగా చేసుకొని దాదాపు మూడు శతాబ్దాలకు పైగా ఐదు వంశాలు పాలించాయి. అవి..

1. బానిస వంశం (క్రీ.శ. 1206-1290)
- ఘోరీ సేనాని, టర్కిష్ జాతీయుడైన 'కుతుబుద్దీన్ ఐబక్' బానిస వంశాన్ని స్థాపించాడు. ఇతను లాహోర్‌ను రాజధానిగా చేసుకున్నాడు.
- ఐబక్ పోలో లేదా చౌగాన్ ఆడుతూ మరణించాడు.
- ఐబక్ తర్వాత అతని అల్లుడు ఇల్‌టుట్‌మిష్ రాజ్యానికి వచ్చాడు. ఇతను రాజధానిని ఢిల్లీకి మార్చాడు.
- ఐబక్ బిరుదులు: లాల్‌బక్ష్, సిపాసలార్.
- దేశంలో తొలిసారి 'టంక' అనే వెండి నాణేలు, జీతల్ అనే రాగి నాణేలు ప్రవేశపెట్టాడు.
- ఇక్తా పద్ధతిని (సైనికులకు జీతాలివ్వకుండా భూమి పన్ను వసూలు చేసుకునే అధికారం) ప్రవేశపెట్టాడు.
- ఇల్‌టుట్ మిష్ తర్వాత అతని కుమార్తె రజియా సుల్తానా (క్రీ.శ. 1236-1240) రాజ్యానికి వచ్చింది. భారతదేశాన్ని పాలించిన తొలి పాలకురాలు ఈమె.
- రజియా సుల్తానా తర్వాత బాల్బన్ బానిస వంశస్థుల్లో గొప్పవాడు. ఈ వంశంలో చివరి వాడు కైకుబాదు.

ఖిల్జీ వంశం (క్రీ.శ.1290-1320)
- జలాలుద్దీన్ ఖిల్జీ ఈ వంశ స్థాపకుడు.

అల్లావుద్దీన్ ఖిల్జీ
- ఢిల్లీ సుల్తాన్ అందరిలోనూ గొప్పవాడు.
- దక్షిణ భారత్‌పై దండెత్తిన తొలి ఢిల్లీ సుల్తాన్
- ఇక్తా వ్యవస్థను రద్దు చేశాడు.
- మార్కెట్ సంస్కరణలు ప్రవేశపెట్టాడు. మద్యపానం నిషేధించాడు. అత్యాచారాలు చేసినవారిపై కఠిన శిక్షలు విధించాడు.

తుగ్లక్ వంశం (1320-1414)
- ఫియాజుద్దీన్ తుగ్లక్ ఈ వంశాన్ని స్థాపించాడు.

మహ్మద్ బిన్ తుగ్లక్
- తుగ్లక్ వంశస్థుల్లో గొప్పవాడు. అసలు పేరు జునాఖాన్
- టంకా (వెండి నాణెం) స్థానంలో రాగి, కాంస్య నాణేలు ప్రవేశపెట్టాడు.
- రాజధానిని ఢిల్లీ నుంచి దేవగిరికి మార్చాడు.
- దక్షిణ భారత రాజ్యాలపై పూర్తి పట్టు సాధించాడు.
- క్షామ నివారణ కోసం తొలిసారిగా 'క్షామ నివారణ' చట్టం చేశాడు.

ఫిరోషా తుగ్లక్
- భారత్‌ను పాలించిన చివరి గొప్ప ఢిల్లీ సుల్తాన్
- షరియత్‌ను తు.చ. తప్పకుండా పాలించిన తొలి ఢిల్లీ సుల్తాన్.
- భారత్‌లో తొలిసారి నీటిపారుదల సౌకర్యాలు ఏర్పరిచాడు.
- ఇక్తా వ్యవస్థను తిరిగి ప్రవేశపెట్టి వంశ పారంపర్యం చేశాడు.

సయ్యద్ వంశం (1414-1451)
- ఈ వంశ స్థాపకుడు సయ్యద్ ఖాజర్ ఖాన్

లోడి వంశం (1451-1526)
- ఢిల్లీ సుల్తాన్‌లలో చివరివారు. వీరు ఆఫ్గన్ జాతీయులు.
- లోడి వంశ స్థాపకుడు బహలాల్ లోడి.
- లోడి వంశస్థుల్లో గొప్పవాడు సికిందర్‌లోడి. ఇతడు ఆగ్రా నగర నిర్మాత.
- లోడి వంశస్థుల్లో చివరివాడు ఇబ్రహీం లోడి. ఇతని ఆహ్వానం మేరకే బాబర్ భారత్‌పై దండెత్తాడు. తర్వాత మొఘలుల పాలన మొదలైంది.

మొఘల్ సామ్రాజ్యం-ముఖ్యాంశాలు
- క్రీ.శ. 1526లో మొదటి పానిపట్టు యుద్ధంలో బాబర్ విజయం సాధించడంతో భారత్‌లో మొఘల్ సామ్రాజ్య స్థాపన జరిగింది.

మొఘలుల రాజకీయ వ్యవస్థ

బాబర్ (1526-30)
- బాబర్ టర్కిష్ జాతీయుడు. మధ్య ఆసియాలోని కాబూల్‌కు చెందినవాడు.
- 1526లో భారత్‌పై దండెత్తి ఇబ్రహీం లోడిని మొదటి పానిపట్టు యుద్ధంలో ఓడించి భారత్‌లో మొఘల్ వంశ స్థాపన చేశాడు.
- 1527లో రాణా సంగ్రామ సింహతో కణ్వయుద్ధం, 1529లో రాజపుత్ర రాజైన మేదినీరాయ్‌తో చందేరి యుద్ధం, 1529 గోగ్రా యుద్ధం చేశాడు.
- 1530లో కాబూల్‌కు వెళ్తూ చనిపోయాడు. బాబర్ సమాధి కాబూల్‌లో ఉంది.
- బాబర్ తన స్వీయ చరిత్ర అయిన 'తుజ్-కి-బాబరి'ని తురుష్క భాషలో రాశాడు.

హుమాయున్ (1530-40, 1555-56)
- హుమాయున్ బాబర్ కుమారుడు. హుమాయున్ అంటే అదృష్టవంతుడు.
- ఈయన కాలంలో ఆఫ్గన్ జాతీయుడైన షేర్షాతో 1537లో చునార్ యుద్ధం, 1539లో చౌసా యుద్ధం, 1540లో కనౌజ్ యుద్ధం చేశాడు. కానీ చివరకు రాజ్యాన్ని వదిలి వెళ్లాడు.
- 1555లో తిరిగి రాజ్యాన్ని పొందాడు.
- గ్రంథాలయంలో మెట్లపై నుంచి జారిపడి మరణించాడు.
- హుమాయున్ గురించి అతని చెల్లెలు గుల్‌బదన్ బేగం 'హుమాయున్‌నామా' రచించింది.

గ్రూప్స్, ఆర్ఆర్‌బీ ప్రత్యేకం
చరిత్ర

అక్బర్ (1556-1605)
- అక్బర్ హుమాయున్ కుమారుడు. భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తుల్లో ఒకడు. నిరక్షరాస్యుడు.
- 1556లో 14 సం.ల వయస్సులో పంజాబ్‌లోని కలనూర్ వద్ద మట్టి సింహాసనంపై అతని సంరక్షకుడు 'బైరాంఖాన్' ఆధ్వర్యంలో పట్టాభిషేకం పొందాడు.
- 1556లో సింహాసనం అధిష్టించిన వెంటనే రెండో పానిపట్టు యుద్ధం హేమూతో చేసి విజయం సాధించి ఢిల్లీని ఆక్రమించాడు.
- అక్బర్ పరమత సహనం వహించి 1563లో తీర్థయాత్రలపై పన్ను, 1564లో జిజియా పన్ను రద్దు చేశాడు.
- 1575లో 'ఇబాదత్‌ఖానా' అనే ప్రార్థనా మందిరాన్ని 1582లో దీన్-ఇ-ఇలాహి అనే నూతన మతాన్ని సర్వమతస్థుల కోసం ప్రారంభించాడు.
- రాజపుత్రులతో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ వారి స్త్రీలను వివాహం చేసుకున్నాడు. రాణి జోద్‌బాయ్ పేరును సిక్రిలో 'జోద్ మహల్' నిర్మించాడు.
- అనేక మంది రాజపుత్రులకు తన రాజ్యంలో ఉద్యోగాలిచ్చాడు. రాజా తాతర్‌మల్‌ను తన రెవెన్యూ మంత్రిగా నియమించుకోవడం దీనికి నిదర్శనం.
- అక్బర్ సమాధి ఆగ్రాకు దగ్గర సికింద్రాలో ఉంది.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

జహంగీర్ (1605-27)
- జహంగీర్ అక్బర్ కుమారుడు. అసలు పేరు సలీం.
- భోగలాలసతకు అలవాటు పడి రాజ్యాన్ని నిర్లక్ష్యం చేసి మొత్తం పరిపాలన తన ప్రేయసి నూర్జహాన్‌కు అప్పజెప్పాడు. నూర్జహాన్ అసలు పేరు మెహరున్నీసా.
- నూర్జహాన్ అంటే 'ప్రపంచ వెలుగు' అని అర్థం. 1611లో జహంగీర్ ఈమెను వివాహం చేసుకున్నాడు.
- 1606లో సిక్కుల ఐదో గురువైన గురు అర్జున్ దేవ్‌ను ఉరి తీయించాడు.
- జహంగీర్ కాలంలో చిత్రలేఖనం అత్యున్నత స్థానం పొందింది. జహంగీర్ కూడా స్వయంగా మంచి చిత్రకారుడు.
- జహంగీర్ కాలంలో ఆంగ్లేయులైన స్టీఫెన్ హాకిన్స్, సర్ థామస్‌రోలు భారత్‌లో వర్తక స్థావరాలు ఏర్పరచుకోవడానికి అనుమతి లభించింది.
- జహంగీర్ న్యాయ గంటను ఏర్పాటు చేశాడు. (సత్వర న్యాయం కోసం). 1627లో జహంగీర్ మరణించాడు.

షాజహాన్ (1628-58)
- షాజహాన్ జహంగీర్ కుమారుడు. అసలు పేరు ఖుర్రం.
- షాజహాన్ కాలంలో వీరి కట్టడాలు అత్యున్నత దశకు చేరుకున్నాయి.
- మొఘల్ సామ్రాజ్యంలో షాజహాన్ పరిపాలన యుగాన్ని 'స్వర్ణయుగం' అంటారు.
- షాజహాన్ తన భార్య ముంతాజ్ మహల్ సమాధిపై ఆగ్రాలో ప్రపంచ ప్రసిద్ధ కట్టడాల్లో ఒకట్టైన తాజ్ మహల్‌ను, మోతీ మసీదు, ఢిల్లీలో ఎర్రకోట వంటి కట్టడాలు నిర్మించాడు. అందుకే ఇతన్ని నిర్మాణానికి యువరాజు అంటారు.
- ప్రసిద్ధి చెందిన నెమలి సింహాసనం కూడా షాజహాన్ తయారు చేయించాడు.

ఔరంగజేబు (1658-1707)
- ఇతను షాజహాన్ కుమారుడు. చివరి గొప్ప మొఘల్ చక్రవర్తి.
- తన పూర్వీకుల భిన్నంగా వ్యవహరించడం వల్ల రాజపుత్రులు, జాట్లు, సిక్కులు, మరాఠాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొన్నాడు. దీంతో మొఘల్ సామ్రాజ్య పతనం ఆరంభమైంది.
- 1675లో సిక్కుల 9వ గురువు తేజ్ బహదూర్ చంపబడ్డాడు.
- 1679లో జిజియా పన్నును తిరిగి ప్రవేశపెట్టాడు.

నూర్ వంశం- షేర్షా (1540-45)
- బాబర్ మరణం తర్వాత హుమాయున్‌తో పోరాడి గెలిచి ఢిల్లీని రాజధానిగా చేసుకుని పాలించాడు.
- షేర్షా అనుసరించిన పరిపాలనా విధానం తర్వాత అక్బర్‌తో, తర్వాత బ్రిటిష్ వారితో అనుసరించబడింది.
- ఢిల్లీ నుంచి ఆగ్రా వరకు గ్రాండ్ ట్రంక్ రోడ్డును నిర్మించాడు.
- నేటి భారత కరెన్సీకి రూపమైన 'రూపయ' అనే వెండి నాణేన్ని అమల్లోకి తెచ్చాడు.
- ఢిల్లీలో పురాణ ఖిల్లా, కోట్ల మైదానాలను నిర్మించాడు.
- 1545లో మరణించాడు. తర్వాత తిరిగి హుమాయున్ తిరిగి 1555లో రాజ్యం ఆక్రమించాడు.

మహారాష్ట్రులు-శివాజీ (1627-1680)
- మొఘలుల పాలనలో విచ్ఛిన్నమైన మహారాష్ట్రులను అంతా ఏకం చేసి భారతదేశంలో గొప్ప రాజ్యంగా శివాజీ ఏర్పాటు చేశాడు.
- 1627లో శివనేరు దుర్గంలో షాజీ బోంస్లే, జిజియాబాయ్ దంపతులకు శివాజీ జన్మించాడు.
- ఇతని గురువు దాదాజీ కొండదేవ్, ఆధ్యాత్మిక గురువుగా సమర్థ రామదాస్‌ను భావించాడు.
- మరాఠా రాజ్యం స్థాపించిన తర్వాత 1674లో ఛత్రపతి పేరుతో రాయ్‌గఢ్‌లో పట్టాభిశిక్తుడై రాజ్యపాలన చేశాడు.
- పరిపాలన కోసం తన రాష్ట్రంలో 'అష్టప్రధాన్' (8 మంది ప్రధానులను) నియమించాడు.
- చౌత్, సర్దేశ్‌ముఖ్ అనే పన్నులు విధించాడు.
- శివాజీని హైందవ మత ధరోద్ధారకుడిగా వర్ణిస్తారు. శివాజీ తర్వాత మహారాష్ట్రలో పీష్వాల పాలన మొదలైంది. పీష్వాలు ముఖ్యంగా బ్రిటిష్ వారిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారు.
- 1761లో మూడో పానిపట్టు యుద్ధం మహారాష్ట్రుల్లోని పీష్వాలకు, ఆఫ్గన్ పాలకుడైన అహ్మద్ షా అబ్దాలికి జరిగింది.
- శివాజీ భూ ఆదాయాన్ని అంచనా వేయడానికి కాతి ఏకరూప కొలమానాన్ని ఉపయోగించేవాడు.
- చివరకు మరాఠా రాజ్యాన్ని బ్రిటిష్ వారు ఆక్రమించారు.
- 1680లో శివాజీ మరణించాడు.

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్ఆర్ఎస్‌సీలో..

హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 31
- **పోస్టులు:** సైంటిస్ట్/ఇంజినీర్ (ఎస్‌సీ)
- **అర్హతలు:** పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో బీఎస్సీ, ఎమ్మెస్సీ, బీఈ/బీటెక్, బీఆర్క్ లేదా తత్సమాన అర్హత ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 30
- **వెబ్‌సైట్:** https://www.nrsc.gov.in

సికింద్రాబాద్ ఆర్మీ స్కూల్‌లో...

సికింద్రాబాద్ ఆర్‌కే పురంలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 26
- **పోస్టులు:** పీజీటీ, టీజీటీ, పీఆర్‌టీ
- **సబ్జెక్టులు:** ఇంగ్లిష్, మ్యాథ్స్, హిందీ, సోషల్ సైన్స్, కంప్యూటర్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, కౌన్సెలర్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 10
- **వెబ్‌సైట్:** https://apsrkpuram.edu.in

ఎన్ఐటీటీటీఆర్‌లో..

చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రెయినింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐటీటీటీఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 26
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ తదితరాలు
- దరఖాస్తు, చివరితేదీ తదితర వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
- **వెబ్‌సైట్:** https://www.nitttrc.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- గ్రూప్స్, ఆర్.ఆర్.బి : కెమిస్ట్రీ, సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

సోమగిరి కొండలు ఏ ప్రదేశంలో ఉన్నాయి?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. 2025, ఫిబ్రవరి నాటికి ఏ రాష్ట్రంలో అత్యధిక రైల్వే స్టేషన్లు ఉన్నాయి?
   1) గుజరాత్ 2) రాజస్థాన్
   3) మధ్యప్రదేశ్ 4) తెలంగాణ
2. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా నియమితుడయ్యే ముందు శివ సుబ్రమణియన్ ఏ పదవిలో ఉన్నారు?
   1) డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా
   2) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా
   3) సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా
   4) అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా
3. రాష్ట్ర పరిపాలనలో కృత్రిమ మేధస్సు స్వీకరణను ప్రోత్సహించడానికి, మహారాష్ట్ర ప్రభుత్వం ఏ టెక్ దిగ్గజంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది?
   1) ఓపెన్ ఏఐ 2) ఎన్‌విడియా
   3) మైక్రోసాఫ్ట్ 4) యాపిల్
4. నీతి ఎన్‌సీఏఈఆర్ స్టేట్స్ ఎకనామిక్ ఫోరం పోర్టల్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ న్యూఢిల్లీలో ప్రారంభించారు. దీని ముఖ్య ఉద్దేశం ఏమిటి?
   1) To Track International Economic Trends
   2) To provide a platform for Policymakers and Researchers to access Consolidated Data
   3) To Regulate State level Economic policies
   4) To serve as a Financial Planning tool for business
5. వెట్రిలై కుంభకోణం తమలపాకు, తోవలై మాణిక్య మలైలకు భౌగోళిక సూచికలు ట్యాగ్ ఇవ్వబడింది. కుంభకోణం తమలపాకు ప్రధానంగా ఏ ప్రాంతంలో లభిస్తుంది?
   1) పశ్చిమ కనుమలు
   2) నీలగిరి కొండలు
   3) కావేరి డెల్టా
   4) తూర్పు తీర మైదానాలు
6. Starbiz క్రెడిట్ కార్డును అభివృద్ధి చేయడానికి ఫెడరల్ బ్యాంక్‌తో ఏ సంస్థలు సహకరించాయి?
   1) RBI and Master card
   2) National Payments Corporation of India and Visa
   3) NPCI and American Express
   4) Visa and Paytm
7. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) ఏప్రిల్ 4 2) ఏప్రిల్ 5
   3) ఏప్రిల్ 3 4) ఏప్రిల్ 7
8. ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రోజుల 'స్కూల్ చలే హమ్' ప్రచారాన్ని ప్రారంభించింది?
   1) మధ్యప్రదేశ్ 2) గుజరాత్
   3) పంజాబ్ 4) ఉత్తరాఖండ్
9. ఐఎన్ఎస్‌వీ తరణి చేపట్టిన ప్రపంచ ప్రదక్షిణ యాత్ర పేరు ఏమిటి?
   1) నావిక సాగర్ పరిక్రమ
   2) ఓషియన్ వారియర్స్ మిషన్
   3) సముద్ర యాత్ర ఎక్స్‌పెడిషన్
   4) ఏదీకాదు
10. 2025, ఏప్రిల్‌లో 'స్ట్రైయిట్ థండర్-2025ఏ' అనే నూతన సైనిక విన్యాసాలను ప్రారంభించిన దేశం?
    1) జపాన్ 2) దక్షిణ కొరియా
    3) చైనా 4) ఇండియా
11. విమాన వస్తువులపై ప్రయోజనాల రక్షణ బిల్లు 2025 ఏ అంతర్జాతీయ ఒప్పందానికి అనుగుణంగా ఉంది?
    1) వాతావరణ మార్పుపై పారిస్ ఒప్పందం
    2) కేప్‌టౌన్ కన్వెన్షన్
    3) జెనీవా కన్వెన్షన్
    4) క్యోటో ప్రొటోకాల్
12. ఇటీవల వార్తల్లో కనిపించిన '9కె33 ఓఎస్ఏ-ఏకే' ఎలాంటి క్షిపణి వ్యవస్థ?
    1) Long Range Ballistic Missile
    2) Anti tank Guided Missile
    3) Short Range Tactical Surface to Air Missile
    4) Air to Air Missile
13. ఆర్బీఐ 90 వార్షిక వేడుకల ముగింపు కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్కడ హాజరయ్యారు?
    1) న్యూఢిల్లీ 2) చెన్నై
    3) బెంగళూరు 4) ముంబయి
14. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు పెన్షన్ పంపిణీ చేయడానికి పీఏవో నుంచి ఏ బ్యాంకుకు అధికారం లభించింది?
    1) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
    2) ఐసీఐసీఐ బ్యాంక్
    3) ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్
    4) యాక్సిస్ బ్యాంక్

సమాధానాలు

1. 2	2. 1	3. 3	4. 2
5. 3	6. 2	7. 1	8. 1
9. 1	10. 3	11. 2	12. 3
13. 4	14. 3		

1. FICCI మీడియా, వినోద కమిటీ సౌత్ చైర్‌పర్సన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) రజనీకాంత్
   2) కమల్ హాసన్
   3) మోహన్‌లాల్
   4) ఎస్ఎస్ రాజమౌళి
2. భారత్, చైనా 75 సంవత్సరాల దౌత్య సంబంధాలను ఎప్పుడు జరుపుకొన్నాయి?
   1) 2025, ఏప్రిల్ 1
   2) 2025, ఏప్రిల్ 2
   3) 2025, ఏప్రిల్ 3
   4) 2025, ఏప్రిల్ 4
3. 2025, మార్చిలో 6000 మెగావాట్ల హెచ్‌వీడీసీ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి రాజస్థాన్ పార్ట్ 1 పవర్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్న కంపెనీ ఏది?
   1) ఎన్‌టీపీసీ లిమిటెడ్
   2) టాటా పవర్
   3) పవర్‌గ్రిడ్ కార్పొరేషన్
   4) భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
4. ట్రంప్ 'రాయితీ' పరస్పర సుంకాల కింద భారత్ నుంచి దిగుమతులపై అమెరికా ఎంత శాతం సుంకాన్ని విధించింది?
   1) 30 శాతం 2) 25 శాతం
   3) 27 శాతం 4) 20 శాతం
5. 2022లో నిఖిల్ సింఘాల్ అత్యంత ఫాలోవర్లు కలిగిన భారతీయ మీడియా వ్యూహకర్తగా ఏ ప్రచురణ గుర్తించింది?
   1) ది ఎకనామిక్స్ టైమ్స్
   2) ది టైమ్స్ ఆఫ్ ఇండియా
   3) ఖలీజ్ టైమ్స్
   4) హిందుస్థాన్ టైమ్స్
6. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన మొదటి యూరోపియన్ దేశం ఏది?
   1) జర్మనీ 2) ఫ్రాన్స్
   3) బ్రిటన్ 4) హంగేరి
7. ఆసియా క్రికెట్ కౌన్సిల్ నూతన అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
   1) షమ్మి సిల్వ 2) ఇహ్‌సన్ మణి
   3) రామ్‌చరణ్ 4) మోసిన్ నఖ్వి
8. ఇంటింటికీ కేవైసీ ధ్రువీకరణ సేవలను అందించడానికి నిప్పాన్ ఇండియా మ్యూచువల్ ఫండ్‌తో ఏ సంస్థ భాగస్వామ్యం కలిగి ఉంది?
   1) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
   2) మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్
   3) డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్
   4) UIDAI
9. చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా హెచ్ శంకర్ నియమితులయ్యారు. సీపీసీఎల్ మాతృసంస్థ ఏది?
   1) ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్
   2) భారత్ పెట్రోలియం
   3) హిందుస్థాన్ పెట్రోలియం
   4) వోఎన్‌జీసీ
10. ఏటా ఏప్రిల్ 5న జాతీయ సముద్రయాన దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ దినోత్సవాన్ని ఎప్పటి నుంచి పాటిస్తున్నారు?
    1) 1919 2) 1958
    3) 1964 4) 1985
11. థాయ్‌లాండ్‌లో జరిగిన ఆరో BIMSTEC శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి మోదీ పాల్గొన్నారు. తదుపరి BIMSTEC శిఖరాగ్ర సమావేశానికి ఏ దేశం ఆతిథ్యం ఇవ్వనుంది?
    1) ఇండియా 2) బంగ్లాదేశ్
    3) భూటాన్ 4) శ్రీలంక
12. ప్రముఖ సినీ నటుడు మనోజ్‌కుమార్ కన్నుమూశారు. మనోజ్‌కుమార్‌కు ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఏ సంవత్సరంలో లభించింది?
    1) 2020 2) 2015
    3) 2018 4) 2023

సమాధానాలు

1. 2	2. 1	3. 4	4. 3
5. 3	6. 4	7. 4	8. 3
9. 1	10. 3	11. 2	12. 2

1. డీఆర్‌డీవో, భారత సైన్యం ఏప్రిల్ 3, 4 తేదీల్లో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపంలో MRSAM ఆర్మీ వెర్షన్ నాలుగు విమాన పరీక్షలను విజయవంతంగా నిర్వహించాయి. ఈ ద్వీపం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) పశ్చిమబెంగాల్ 2) ఒడిశా
   3) ఏపీ 4) తమిళనాడు
2. ఆటోమేటిక్ వీల్ ప్రొఫైల్ మెజర్‌మెంట్ సిస్టమ్స్ సేకరణ, సంస్థాపన కోసం దేనితో అవగాహన ఒప్పందంపై సంతకం చేయడంతో రోలింగ్ స్టాక్ నిర్వహణలో ఆటోమేషన్, సామర్థ్యం వైపు భారతీయ రైల్వేలు పెద్ద అడుగు వేశాయి?
   1) ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్
   2) హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్
   3) చెన్నై మెట్రో రైల్ కార్పొరేషన్
   4) పుణె మెట్రో రైల్ కార్పొరేషన్
3. సోమగిరి కొండలపై నూతన చోళ శాసనం కనుగొన్నారు. ఈ కొండలు ఏ ప్రదేశంలో ఉన్నాయి?
   1) కోయంబత్తూర్ 2) తిరుచునాపల్లి
   3) తిరునల్వేలి 4) మధురై
4. ప్రతి రైతుకు ప్రత్యేకమైన రైతు గుర్తింపును సృష్టించే రైతు రిజిస్ట్రీలో ఏ రాష్ట్రం మొదటి ర్యాంకును సాధించింది?
   1) గుజరాత్ 2) మధ్యప్రదేశ్
   3) రాజస్థాన్ 4) హర్యానా
5. బేటీ బచావో బేటీ పఢావో పథకం 2014-15లో 918గా ఉన్న జనన లింగ నిష్పత్తిని 2023-24 నాటికి ఎంతకు పెంచడానికి దారి తీసింది?
   1) 930 2) 920
   3) 940 4) 970
6. అసోం రాష్ట్ర అత్యున్నత పౌర పురస్కారం అయిన అసోం బైభవ్ అవార్డును 2025లో ఎవరికి ప్రదానం చేశారు?
   1) దల్బీర్ సింగ్ సుహాగ్
   2) మనోజ్ పాండే
   3) ప్రతాప్ కలిటా 4) బిపిన్ రావత్
7. 2025, మే లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఎగరనున్న భారతీయ వ్యోమగామి ఎవరు?
   1) అంగద్ ప్రతాప్
   2) అజిత్ కృష్ణన్
   3) ప్రశాంత్ నాయర్
   4) శుభాన్షు శుక్లా
8. బ్రెజిల్‌లోని ఫోజ్ డో ఇగ్వాకులో జరిగిన బాక్సింగ్ ప్రపంచ కప్ 2025 ఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయ బాక్సర్‌గా పురుషుల 70 కిలోల సెమీఫైనల్లో ఫ్రాన్స్‌కు చెందిన యకాన్ ట్రోర్‌ను 5-0 తేడాతో ఓడించి ఎవరు గెలిచారు?
   1) హితేష్
   2) అజిత్ కృష్ణన్
   3) రామ్‌చరణ్ కుమార్ గౌడ్
   4) శుభాన్షు శుక్లా
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపనకు గుర్తుగా ఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తారు. డబ్ల్యూహెచ్‌వో ఏ సంవత్సరంలో స్థాపించారు?
   1) 1950 2) 1945
   3) 1948 4) 1946
10. ప్రధాని మోదీని మిత్రభూషణ్‌తో సత్కరించారు. ఈ అవార్డును ఏ దేశం ప్రదానం చేసింది?
    1) మారిషస్ 2) గయానా
    3) శ్రీలంక 4) థాయ్‌లాండ్
11. రామేశ్వరంలో ప్రధాని మోదీ నూతన పంబన్ వంతెనను ప్రారంభించారు. ఈ వంతెనను దాటే మొదటి రైలు ఏది?
    1) తాంబరమ్ ఎక్స్‌ప్రెస్
    2) తేజస్ ఎక్స్‌ప్రెస్
    3) అండమాన్ ఎక్స్‌ప్రెస్
    4) అవంతిక సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్
12. 2025, మే లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్, ఖేలో ఇండియా పారా గేమ్స్‌కు తదుపరి ఆతిథ్యం ఇచ్చే రాష్ట్రం ఏది?
    1) అరుణాచల్ ప్రదేశ్
    2) బీహార్
    3) ఒడిశా 4) మధ్యప్రదేశ్
13. 2023లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ప్రైవేట్ పెట్టుబడులకు భారత్ ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో స్థానంలో నిలిచింది?
    1) 12 2) 10 3) 5 4) 9

సమాధానాలు

1. 2	2. 1	3. 4	4. 3
5. 1	6. 3	7. 4	8. 1
9. 3	10. 3	11. 1	12. 2
13. 2			

సత్యనారాయణ
టాపర్స్ ఇ